క్లుప్తంగా

క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు జారీ చేయాలి



రుద్రూర్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు క్యాష్‌లెస్ హెల్త్‌కార్డులను జారీచేయాలని తపస్ రాష్ట్ర బాధ్యులు కర్నె శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం రుద్రూర్, కోటగిరి, పోతంగల్ మండలాల్లో పర్యటించి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...ఎస్ జీ టి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు పీఎస్ హెచ్ఎం పోస్టులను భర్తీ చేయాలని ,ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని డిమాండ్ చేశారు. తపస్ నాయకులు గాండ్ల మోహన్, కోటగిరి, పోతంగల్ మండలాల తపస్ అధ్యక్షులు మహాజన్ నర్సింలు ,బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి లోగం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన క్రీడాకారుడికి అభినందనలు



రెంజల్(బోధన్): మండలంలోని తాడ్‌బిలోలి హైస్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థి కొక్కొండ అర్వింద్‌ను బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయులు అభినందించారు. ఈ నెల 18, 19వ తేదీల్లో తమిళనాడులోని నమ్మక్కల్‌లో నిర్వహించిన 17వ స్థాయి సౌత్‌జోన్ నేషనల్ నెట్ బాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయిలో 3వ స్థానాన్ని సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి అర్వింద్‌ను హెచ్ఎం రేఖతో పాటు ఉపాధ్యాయులు సునిల్, అనంతస్వామీ, రవీందర్, సాయికుమార్, పీడీ కుమార్, నర్సింగ్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు




ఆర్మూర్‌టౌన్: మైనర్ బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని ఆపరేషన్ ముస్కాన్ ఎస్సై ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఆపరేషన్ ముస్కాన్ 11టీఎం అధికారులు పట్టణంలోని పలు దుకాణాలను, ప్రాంతాలను తనిఖీలు చేపట్టారు. ఐసీడీఎస్ సీపీవో గణేష్, హెల్త్ డిపార్ట్‌మెంట్ ఎంపీహెచ్‌వో రాజేందర్, సాధన ఎన్జీవో ఆర్గనైజేషన్ స్రవంతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఏ రంగంలోనైనా పట్టు సాధించవచ్చు



ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు కష్టపడి చదివితే ఏ రంగంలోనైన పట్టు సాధించవచ్చని, దాని కోసం ఒత్తిడికి గురికావొద్దని ఆర్మూర్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్‌పర్సన్ శ్రీదేవి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని పిప్రిరోడ్డులో గల వేల్పూర్ ఎస్సీ గురుకుల పాఠశాల, కళాశాలను బుధవారం సందర్శించారు.ఇటీవలే ఇంటర్ బైపీసీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి సంతోష్ ఆత్మహత్య ఘటనపై కళాశాల సిబ్బంది, విద్యార్థులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల గదులను, వసతి గృహాన్ని పరిశీలించారు. కార్యక్రమంలోఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల శ్రీధర్, మద్దుల గంగారాం, సీఐ సత్యనారాయణగౌడ్, కోర్టు సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



డొంకేశ్వర్(ఆర్మూర్): పేదలకు సీఎంఆర్‌ఎఫ్ వరంగా మారిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిసెరం భూమేశ్ రెడ్డి అన్నారు. బుధవారం డొంకేశ్వర్ మండల కేంద్రంలో ముగ్గురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కండెల సంధ్యకు రూ.17వేలు, ఇలియాజ్ రూ.26వేలు, చాకలి చిన్నయ్య రూ.40వేలు మంజూరైనట్లు తెలిపారు. అలాగే తొండాకూర్‌లో మద్దుల నరేశ్‌కు రూ.58వేల చెక్కును అందజేశారు. హరిదాస్, బాపురావు, వైఎస్ గంగాధర్, దశాగౌడ్ ఉన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల కృషి అభినందనీయం

- సబ్ కలెక్టర్ వికాస్ మహతో
- బోధన్ ఆర్టీసీ బస్టాండ్‌లో మహాలక్ష్మి ఉచిత ప్రయాణ సంబురాలు



నందిపేట బస్టాండ్ లో సంబురాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, ప్రయాణికులు



బోధన్ ఆర్టీసీ బస్టాండ్‌లో సన్మానం పొందిన ఆర్టీసీ ఉద్యోగులతో సబ్ కలెక్టర్ వికాస్ మహతో

బోధన్/నందిపేట్/ ఆర్మూర్ టౌన్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి సమర్ధవంతంగా అమలు చేస్తున్న ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు,కార్మికుల సమిష్టి కృషి అభినందనీయమని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన 18 నెలల కాలంలో 200 కోట్ల మంది మహిళల ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా బుధవారం పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ పథకానికి మహిళల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. డీఎం విశ్వనాథ్ మాట్లాడుతూ పథకం ప్రారంభం నాటి నుంచి డిపో బస్సుల్లో కోటి 55 లక్షల 82 వేల మంది ఉచిత ప్రయాణాలు చేశారని, దీని ద్వారా రూ.58 లక్షల 28 వేల 97 ఆదాయం సమకూరిందన్నారు. ఉద్యోగుల కృషితోనే సాధ్యమైందని పేర్కొన్నారు. ఈసందర్భంగా కళాశాల,పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. మండల న్యాయ సేవాధికార సంస్థ మధ్యవర్తిత్వ కేంద్రం ప్రతినిధి పద్మాసింగ్, జిల్లా మహిళా సాధికారత సంస్థ కో–ఆర్డినేటర్ స్వప్న, డిపో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఆర్మూర్ ప్రయాణ ప్రాంగణంలో నిర్వహించిన సంబురాలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థినులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.నందిపేట మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత బస్సు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ మాట్లాడారు. సీనియర్ నాయకులు ఇసుబ్, గొజ్జి రాజేందర్, ఎర్రం లింగం, మజరొద్దీన్, కిష్టాగౌడ్, భోజన్న, నడ్కూడా భూమన్న, హైమద్, బలిజ శంకర్, మన్నూర్ భూమేశ్, మన్నె సాగర్, తిమ్మల శివ, తమ్మల్లా దేవేందర్, కాంతం చిన్నయ్య, జావీద్, కొండూరు పోశెట్టి, నర్సయ్య, నర్సింహ,కాజవాలి, ముప్పెడ శ్రీనివాస్, నిరది సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతి అందిస్తున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో



ఆర్మూర్ ఆర్టీసీ బస్టాండ్‌లో విద్యార్థులను సన్మానిస్తున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం కావాలి



బోధన్‌లో మాట్లాడుతున్న వడ్డి మోహన్ రెడ్డి



బోర్గాంలో మాట్లాడుతున్న స్రవంతి

బోధన్: స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డి మోహన్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. బుధవారం పట్టణ కేంద్రంలోని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్ రెడ్డి కార్యాలయంలో బోధన్ మండల స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు సిర్ప సుదర్శన్, ప్రధాన కార్యదర్శులు లక్ష్మా రెడ్డి, వెంకటేశ్, కార్యదర్శులు జయరాం, సౌందర్యకిరణ్ ఉన్నారు.

ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామ శివారులో నిర్వహించిన మండల స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పార్టీ మండల అధ్యక్షుడు కోల ఇంద్రకరణ్, పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కూరెళ్ల శ్రీధర్, మండల ప్రభావరి నాగుల లక్ష్మి నారాయణ,జిల్లా కార్యదర్శి రాంచందర్, మండల ప్రధాన కార్యదర్శులు గెంటే శ్రీనివాస్, సాయివేణు, మల్లెపూల శ్రీనివాస్, మీడియా కన్వీనర్ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

రుద్రూర్: స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని పోతంగల్ మండల బీజేపీ అధ్యక్షుడు బజరంగ్ హన్మాండ్లు పిలుపునిచ్చారు. పోతంగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కార్యకర్త శ్రమిస్తే విజయాన్నిఅందుకుంటామన్నారు. నాయకులు సుధాకర్ గౌడ్, విజయ్ పటేల్, ప్రకాష్ పటేల్, సూదం అశోక్, రాజాగౌడ్ తదితరులున్నారు.

రెంజల్(బోధన్): స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో కాషాయ జెండాను ఎగురవేయాలని నిజాబామాద్ మాజీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బోర్గాంలో బీజేపీ మండల కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షుడు యోగేష్, మాజీ జెడ్పీటీసీ మేక విజయ, నాయకులు చుక్క రాజుగౌడ్, గోపికృష్ణ, సంతోష్, ప్రసాద్ పాల్గొన్నారు.

బాల్కొండ: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ సత్తా చాటాలని ఆ పార్టీ ప్రభారి ముస్కు భూమేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో బీజేపీపార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ మండల అధ్యక్షుడు అంబటీ నవీన్, ఎన్నికల కన్వీనర్ జగన్, ప్రధాన కార్యదర్శి సాయికిరణ్, నాయకులు రవి, భావన్న, బూస సత్యనారయణ, గెంట్యాల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ సక్సెస్



బోధన్‌లో నినాదాలు చేస్తున్న వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు



ఆర్మూర్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

బోధన్/ఆర్మూర్‌టౌన్/ బాల్కొండ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల జేఏసీ పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్‌కు పిలుపు నిచ్చింది. బుధవారం బోధన్, ఆర్మూర్ పట్టణాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ఇంటర్ కళాశాలలను వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు బంద్ నిర్వహించారు. విద్యా సంస్థల బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది.ఈ సందర్భంగా ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కన్వీనర్ ఎండీ మోసిన్, ఏఐపీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయి కుమార్ మాట్లాడారు. విద్యార్థి సంఘాల పలువురు నాయకులను పోలీస్‌లు అరెస్ట్ చేసి టౌన్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం విడుదల చేశారు. పీడీఎస్‌యూ డివిజన్ ఇన్‌చార్జి సాయి నాథ్, ఏఐఎస్‌బీ డివిజన్ కార్యదర్శి రాజన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విఘ్నేష్,నాయకులు హరూన్,అద్నాన్, విశాల్ పాల్గొన్నారు. అలాగే ఆర్మూర్‌లో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్, ఏరియా అధ్యక్షుడు నిఖిల్‌లు మాట్లాడారు.మనోజ్, భాను, అశోక్, ప్రభాస్, ఆనంద్, మధు, రాము, రాహుల్ పాల్గొన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖకు వెంటనే మంత్రిని కేటాయించాలని పీడీఎస్‌యూ ఆర్మూర్ ఏరియా అధ్యక్షుడు నిఖిల్ డిమాండ్ చేశారు. బాల్కొండ మండల పరిధిలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. పీడీఎస్‌యూ ఏరియా కార్యదర్శి సిద్ధు, నాయకులు ఆనంద్, చరణ్, భాను ఉన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు



మోతె జెడ్పీహెచ్ఎస్‌లో సభ్యత్వం నమోదు చేయిస్తున్న టీచర్లు

వేల్పూర్/రుద్రూర్ : ఉపాధ్యాయుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తానని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగోని కిషన్ అన్నారు. బుధవారం కోటగిరి మండల కేంద్రంలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు.వేల్పూర్ మండలం మోతె, రామన్నపేట్, పచ్చలనడ్కుడ, అక్లూర్, వాడి, కొత్తపల్లి, అమీనాపూర్ పాఠశాలల్లో పీఆర్‌టీయూ నాయకులు సభ్యత్వ నమోదు చేపట్టారు. పీఆర్‌టీయూ అధ్యక్షుడు బోడ దే వానందం, ప్రధాన కార్యదర్శి సి.వి.నర్సింహారావు, రాష్ట్రనాయకులు పఠాని గంగాధర్, విజయ్‌కుమార్, రవి కుమార్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు బర్ల సాయిలు ,ప్రధాన కార్యదర్శి ఉదయ్ చందర్, ఎంఈవో శ్రీనివాసరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంగారాజు, శానం సాయిలు, యు.సుధీర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ హర్షద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



వినతిపత్రం అందజేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘం సభ్యులు

బాల్కొండ: బాల్కొండ మండలం వన్నెల్(బి) గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించిన 23 ఎకరాల 12 గుంటల భూమిలో ఎవరికి కూడా దారి లేదని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల సభ్యులు బుధవారం తహసీల్దార్ కార్యాలయానికి తరలి వచ్చారు. తహసీల్దార్ కార్యాలయానికి భారీ సంఖ్యలో తరలి వచ్చి నిరసన తెలిపారు. దీంతో స్పందించిన తహసీల్దార్ శ్రీధర్ సమస్యను తెలుపుటకు ప్రతినిధులు రావాలని సూచించారు. దీంతో పది మంది ప్రతినిధులు వెళ్లి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ(పెండ) సంఘం కు చెందిన భూమిని అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. గ్రామానికి చెందిన అగ్రకులాల వారు దారి ఉందని పనులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి జైలు

బాల్కొండ: మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన మెండోరా మండలం బుస్సాపూర్‌కు చెందిన కొప్పెల ప్రణీత్‌కు బుధవారం ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ముప్కాల్ ఎస్సై రజనీకాంత్ తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడడంతోపాటు తాగిన మైకంలో అల్లరి చేసినట్లు తెలిపారు. తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



భీమ్‌గల్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న యూఎస్‌పీసీ నాయకులు

మోర్తాడ్/బోధన్/ మాక్లూర్/బాల్కొండ/ఆర్మూర్ టౌన్ : విద్యారంగంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ), డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలయ్య డిమాండ్ చేశారు. బుధవారం భీమ్‌గల్ తహసీల్దార్ షబ్బీర్‌కు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందించారు. విద్యారంగాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, ఇందుకు నిరసనగా ఆగష్టు 1న ఆందోళన కార్యక్రమాలను నిర్వహించనున్నామని వెల్లడించారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పెండింగ్‌లోని ఉపాధ్యాయుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని కోరుతూ సాలూర మండల తహసీల్దార్ శశిభూషణ్‌కు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మండల ప్రతినిధులు ,సభ్యులు వినతి పత్రం అందించారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మాక్లూర్ డిప్యూటీ తహసీల్దార్ పద్మకు అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కపిల్‌దేవ్ మాట్లాడారు. ఉద్యోగులకు ఓపీఎస్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మెండోరా మండల కేంద్రంలో తహసీల్దార్ సంతోష్‌రెడ్డికి , ముప్కాల్ మండలంలో తహసీల్దార్ ముజీబొద్దీన్‌కు ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి సభ్యులు వినతి పత్రం అందజేశారు. యూఎస్‌పీఎస్ ఆధ్వర్యంలో ఆర్మూర్‌లో డిప్యూటీ తహసీల్దార్ సుజాతకు వినతిపత్రం అందజేశారు. డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ విజయ్‌కమార్, ఏక్‌నాథ్, సురేందర్, ప్రవీణ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంగీత, భూమేశ్వర్, ఇమ్మాన్యూయేల్, రాజ్‌కుమార్, ఉపాధ్యాయ పోరాట కమిటీ మండల కమిటీ ప్రతినిధులు కాంబ్లే విఠల్,అరుణ్ కుమార్, గాండ్ల అబ్బయ్య, కాముని స్వామి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఎస్ రాజారాం, మల్క జనార్దన్, ఈసందర్భంగా నాయకులు రమేశ్, శ్రీనివాస్‌లు మాట్లాడారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి సభ్యులు , యూటీఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పౌల్ట్రీ ఫారాలను తనిఖీ చేసిన అధికారులు



ఆలూర్‌లో తనిఖీ చేస్తున్న అధికారులు

పెర్కిట్(ఆర్మూర్)/ రుద్రూర్/బోధన్ : ఆలూర్, కోటగిరి మండలాల్లోని గ్రామాల్లో పౌల్ట్రీ ఫారాలను వ్యవసాయ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సంయుక్తంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు వ్యవసాయానికి సరఫరా చేస్తున్న యూరి యాను కోళ్ల ఫారాల్లో వినియోగిస్తున్నారన్న సమా చారం మేరకు తనిఖీలు చేపట్టారు. అలాగే కోళ్ల దా ణాకు వాడే ఆహార పదార్థాల నిల్వను పరిశీలించారు. తనిఖీల్లో తహసీల్దార్లు రమేష్, గంగాధర్, ఏవోలు రాంబాబు, రాజు, ఎస్సై సునీల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామ శివారులో గల ఓ కోళ్ల ఫారంను మండల అధికారుల బృందం సందర్శించి తనిఖీ నిర్వహించారు.

ఆయిల్‌పామ్‌తో లాభాలు



డొంకేశ్వర్(ఆర్మూర్): ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయాధికారి మధుసూదన్ అన్నారు. బుధవారం డొంకేశ్వర్ మండలం తొండాకూర్‌లో ప్రీయూనిక్ కంపెనీ ప్రతినిధులతో కలిసి ఆయిల్‌పామ్‌పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగుకు పలు రకాల సబ్సిడీలు ఇస్తుందన్నారు. ఉద్యాన శాఖ అధికారి రాజు, ఏఈవో ప్రశాంత్, కంపెనీ ఏరియా మేనేజర్ సాయికిరణ్, నిఖిల్ ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



భీమ్‌గల్‌లో రోడ్డుపై నిలువ ఉన్న నీటిని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ గంగాధర్

మోర్తాడ్/నందిపేట/ఆర్మూర్‌టౌన్ : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని భీమ్‌గల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ అన్నారు. వర్షం నీరు రోడ్లపై నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఆయన పలువార్డులను సందర్శించారు. రాజారాంనగర్ కాలనీలో రోడ్డుపై నిలువ ఉన్న నీటిని తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. నందిపేటలో పలు వార్డులలో డ్రెయినేజీల వెంబడి జీపీ సిబ్బంది బ్లీచింగ్ పౌడర్‌ను చల్లారు. అలాగే నిల్వ ఉన్న మురుగు నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో శ్రీనివాసరావు ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.పంచాయతీ కార్యదర్శి మహేందర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 19వ, 34వ వార్డులో ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై ఇన్‌చార్జి శానిటరి ఎస్సై సురేష్ అవగాహన కల్పించారు. పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి, ఇన్‌చార్జి వార్డ్ ఆఫీసర్లు మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచారం భాస్కర్‌రెడ్డి జన్మదిన వేడుక



రుద్రూర్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



వర్ని మండల కేంద్రంలో..

రుద్రూర్/వర్ని : రుద్రూర్, కోటగిరి, పోతంగల్, వర్ని, చందూర్, మోస్రా మండల కేంద్రాల్లో మాజీ డీసీసీబీ చైర్మన్ ,కాంగ్రెస్ నాయకుడు పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన చౌరస్తాల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కోటగిరి మైనారిటీ స్కూల్‌లో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నరోజి గంగారాం, విండో చైర్మన్ బి . సంజీవరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, పుప్పాల శంకర్, మండల నాయకులు పత్తి రాము,సంగయ్య, పత్తి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం

ఆర్మూర్‌టౌన్: ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డిపై ఎవరైనా అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం బీజేపీ నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదిశాతం భూములు కబ్జాకు గురికాకుండా ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి కృషిచేస్తుంటే కొందరు దీన్ని వక్రీకరించి అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. బీజేపీ టౌన్ సెక్రటరీ ప్రసన్నగౌడ్, బీజేవైఎం ఉపాధ్యక్షుడు ఉదయ్‌గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఎరువుల కొరతను నివారించాలి

వర్ని: రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల కొరతను నివారించి రైతులకు అందుబాటులో ఉంచాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం వర్ని మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎరువుల కోసం రైతులు గోడౌన్ల వద్ద ఫర్టిలైజర్ షాప్‌ల వద్ద పడిగాపులు పడవలసిన పరిస్థితి నెలకొందనిన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. సీపీఎం వర్ని ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ కమిటీ సభ్యులు లక్ష్మణ్, భీమయ్య, సాయిలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్తలకు ఆర్థిక సహాయం

బాల్కొండ: మెండోరా మండలం సోన్‌పేట్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త మంగలి నర్సయ్య అనారోగ్యంతో మరణించాడు. దీంతో బుధవారం డీసీసీబీ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

పదోన్నతి పొందిన డాక్టర్ ప్రేమానందం



వేల్పూర్: వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.ప్రేమానందం నిర్మల్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజికి ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. డాక్టర్ ప్రేమానందం కొన్నేళ్లుగా నిజామాబాద్ మెడికల్ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం నిర్మల్ మెడికల్ కాలేజీకి ప్రొఫెసర్‌గా పదోన్నతి కల్పించినట్లు ప్రేమానందం బుధవారం విలేకరులకు వెల్లడించారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

ఆర్మూర్‌టౌన్: యూఎస్‌ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యా రంగసమస్యలపై, ప్రైవేట్ కార్పొరేట్ ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా బుధవారం చేపట్టిన చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని యూఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దాల నాగరాజు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాల్లో ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమేనన్నారు.

హెల్మెట్ వినియోగంపై అవగాహన

రుద్రూర్: ద్విచక్రవాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై సాయన్న సూచించారు. మండలంలోని రాయకూర్ గ్రామంలో బుధవారం వివిధ సామాజిక అంశాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్థానిక నాయకులు, యువకులు పాల్గొన్నారు.

యూరియాను అవసరం మేరకు విక్రయించాలి

మాక్లూర్: యూరియాను రైతులకు ఎంత అవసరమో అంతే విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి పద్మ ఎరువుల దుకాణదారులకు సూచించారు. బుధవారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువుల స్టాకును పరిశీలించి, పురుగుల మందుల విక్రయాలు ఎలా జరుపుతున్నారు అనే వివరాలను యజమానులను అడిగి తెలుసుకున్నారు.